క్లుప్తంగా

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



కేటీఆర్‌తో మాట్లాడుతున్న మెచ్చా నాగేశ్వరరావు

అశ్వారావుపేటరూరల్: బీఆర్‌ఎస్ పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శనివారం అశ్వారావు పేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కలిశారు. ఈ మేరకు హైద రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో మాజీ సీఎం కేసీఆర్‌కు శస్త్రచికిత్స జరగ్గా, ఆయన ఆరోగ్య వివరాలను కేటీఆర్‌ను కలిసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లా డుతూ.. మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు హరికృష్ణ, దొడ్డ మల్లికార్జున్ ఉన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

అశ్వారావుపేట: విద్యార్థుల విషయంలో నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్న అశ్వారావుపేట ఎస్టీ హాస్టల్ ప్రధానోపాధ్యాయుడిపై తక్షణమే చర్య లు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. హెచ్‌ఎం స్థానికంగా ఉండకుండా, విద్యార్థులు అనారోగ్యానికి గురైన నప్పుడూ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తు న్నట్లు ఆరోపించారు. అలాగే హాస్టల్‌కు అం దిస్తున్న నిత్యావసరాలు, ఇతర సరుకులను పక్కదారి పట్టిస్తున్నట్లు చెప్పారు. ఐటీడీఏ డీడీ, ఏటీడీడబ్ల్యూఓ పర్యవేక్షణ లేకపోవడం వల్ల హాస్టల్ పరిస్థితి అధ్వానంగా మారింద న్నారు. ఈ కార్యక్రమంలో రాజు, మహేష్, వంశి, కల్యాణ్ ఉన్నారు.

జవాన్ల శ్రమదానం



ఆలయ ప్రాంగణంలో శ్రమదానం చేస్తున్న జవాన్లు

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని బస్టాండ్ సెంటర్, శ్రీదాసాంజ నేయ ఆలయ ప్రాంగణంలో 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ జవాన్లు శనివారం శ్రమదానం చేప ట్టారు. ఈ సందర్భంగా చెత్తా చెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్ర మంలో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రేవతి, సీఐలు భాషా, కాశయ్య, జవాన్లు తదిత రులు పాల్గొన్నారు.

బస్సు సదుపాయం కల్పించండి

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండ నుంచి జూలూరుపాడు వరకు ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకు లు శనివారం కొత్తగూడెంలో డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. చంద్రుగొండ-జూలూరుపాడు మండలాల మధ్య అనేక గిరిజన గ్రామాలున్నాయని, వందలాది మంది నిత్యం రాకపోకలు చేస్తుంటారని నాయకులు మేనేజర్‌కు వివరించారు. చంద్రుగొండ-జూలూరుపాడు, చంద్రుగొండ-తుంగారం మీదుగా సుజాతనగర్ వరకు బస్సు సర్వీసులు ఉండేవని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకు లు కొండపల్లి శ్రీధర్, రాయి రాజా, ఎస్‌కె.నాగుల్‌మీరా, జె.రాము పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

చర్లరూరల్: చర్ల మండలంలోని పాతచర్ల గ్రామంలో శనివారం ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వ హించారు. 65 మందిని పరిశీలించిన డాక్టర్ పూజ.. అవసరమైన వారికి ఆయుర్వేద మం దులను పంపిణీ చేశారు. హెచ్‌ఈఓ వేణు గోపాలకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ రాం ప్రసాద్, సుశీల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మణుగూరుటౌన్: పట్టణ పరిధిలోని చిన్న రాయిగూడెంలో నివసిస్తున్న ఒంటరి గిరిజన మహిళ నాగమణి మిచాంగ్ తుపాన్ వల్ల పూరిగుడిసె పూర్తిగా నేలమట్టమైంది. విషయం తెలుసుకున్న బీజేపీ పినపాక నియో జకవర్గ నాయకులు పాడియం బాలరాజు ఆధ్వర్యంలో బాధితురాలు సబ్కా నాగమణికి శనివారం రూ.5వేల ఆర్థిక సాయం అందజే శారు. అనంతరం చిన్నరాయిగూడెంలో కల్లా ల్లో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. సం బంధిత అధికారులతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులూ లేకుండా కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ముత్యాల వెంకటేశ్వర రావు, ఈసాల వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేశ్, బోగె చంద్రరావు, ఎర్రోజు నాగమణి, కొండ్రు ప్రశాంత్, నారాయణమూర్తి, దూళిపూడి శివప్రసాద్, ముత్తయ్య ఉన్నారు.

మహాలక్ష్మి వచ్చేసింది..

- పథకం అమలుకు శ్రీకారం
- ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం ప్రారంభం
- నారీమణుల నుంచి విశేష స్పందన



మణుగూరురూరల్: డిపోలో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ బ్రహ్మయ్య



అశ్వారావుపేట: బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న మహిళా కానిస్టేబుల్ కృష్ణవేణి



భద్రాచలంటౌన్: జెండా ఊపి తొలి బస్ సర్వీసును ప్రారంభిస్తున్న అధికారులు

మణుగూరురూరల్/మణుగూరుటౌన్: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభు త్వం నూతనంగా శ్రీకారం చుట్టిన మహాలక్ష్మి పథకం శనివారం ప్రారంభమైంది. మహిళల ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని స్థానికంగా ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య శనివారం మణుగూరు డిపో వద్ద ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, నగరాల్లో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుం దని తెలిపారు. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆర్టీసీ బస్సు ల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించి ఇచ్చిన హామీని నెరవేర్చింద న్నారు. మేనిఫెస్టోల్లో పొందుపర్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనే జర్ టి.స్వామి, అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా భద్రాచలం ఆర్టీసీ డిపో మేనే జర్ బి.రామారావు, పట్టణ సీఐ నాగరాజు రెడ్డితో కలిసి శనివారం జెండా ఊపి తొలి ఉచిత బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం రామారావు మాట్లాడుతూ.. తెలంగాణకు చెందిన మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా ఉచితంగా రాష్ట్రం మొత్తం తిరిగి రావచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకే ఈ పథకం వర్తిస్తుందని, రాష్ట్రం మారితే టిక్కెట్ తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులు, ప్రభుత్వ మహిళా ఉద్యోగులు, కార్మిక మహిళలం దురూ ప్రభుత్వం కల్పిస్తున్న ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా, తొలిరోజు మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉచిత బస్సును ఎక్కేందుకు మహిళలు భారీగా తరలిరావడంతో బస్టాండ్ ఆవరణలో సందడి వాతావరణం నెలకొం ది. బస్సులు మొత్తం మహిళలతో నిండి పోవడం తో పురుషులు కొందరు అసహనం వ్యక్తం చేశారు. తమకు కొన్ని సీట్లు కేటాయించాలని కండక్టర్లను కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ప్రభుత్వం వైద్యురాలు సంకీర్తన, భాగ్యలక్ష్మి, సూప ర్‌వైజర్స్, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: మహాలక్ష్మి పథకాన్ని అమలులో భాగంగా శనివారం అశ్వారావుపేట ఆర్టీసీ బస్సు స్టాండ్‌లో సత్తుపల్లి డిపో పల్లె వెలుగు బస్సును మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. ఉచిత ప్రయాణాన్ని మహిళా కానిస్టేబుల్ కృష్ణవేణి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై పి.శ్రీకాంత్, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్య నారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు వేముల భారతి, కాంగ్రెస్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, వేముల ప్రతాప్ పాల్గొన్నారు.

చాలా సంతోషంగా ఉంది



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేరుస్తా మని చెప్పిన మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తెలంగాణలో కల్పించడం సంతోషంగా ఉంది. 7వ తేదీన ప్రమా ణ స్వీకారం చేసి రెండు రోజుల్లోనే అమలు చేయడం అభినందనీయం.

– సీతారమణ, మణుగూరు

భారాన్ని తగ్గించారు..



ఇళ్లలో పిల్లలకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న మా లాంటి వారికి ఈ సౌకర్యం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. దూరాభారం ప్రయాణ ఖర్చులు తగ్గించి కొత్తగూడెంలో కూతురు ఇంటికి పోయేందుకు ఉచిత ప్రయాణం కల్పించారు.

– నర్సమ్మ, బావనకుంట, మణుగూరు

మహిళా సాధికారత..



సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లో మహాలక్ష్మి పథం ప్రవేశపెట్టి.. ఇది పేద మహిళల సాధికార తకు కృషి చేసే ప్రభుత్వమని నిరూపించుకున్నారు. ఇచ్చిన హామీల అమలుకు నాందిపలికారు. మాట నిలబెట్టుకుని మహిళల్లో సంతోషం నింపారు.

– కృష్ణవేణి, మణుగూరు

ఆర్థిక భారం తగ్గుతుంది..



నేను ఉద్యోగ రిత్యా ప్రతి రోజూ పాల్వంచ నుంచి భద్రా చలం ఆర్టీసీ బస్సులో ప్రయా ణిస్తున్నాను. నాలాగా ప్రతి రోజూ ఆర్టీసీ బస్సుల్లో మహిళ లు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఇలాంటి వారందరికీ ఉచిత ప్రయాణం చేయడానికి అవ కాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞత లు. దీనివల్ల మధ్య తరగతి ప్రజలకు కొంతమేర ఆర్థిక భారం తగ్గుతుంది.

– స్వర్ణకుమారి, పాల్వంచ

అనారోగ్య సమయంలో ఆసరా



మహాలక్ష్మి పథకం ప్రారంభిం చిన రోజు ఉచితంగా బస్సులో ప్రయాణం చేయడం సం తోషంగా ఉంది. పేద మహిళ లు అనారోగ్యానికి గురైన ప్పుడు ఖమ్మం, హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. అలాంటి సమయంలో రవాణా ఖర్చులు భారీగా అవుతున్నాయి. ఇప్పుడు ఆ ఖర్చులు ఆదా అవు తాయి. ఇక నుంచి ఆర్టీసీ బస్సుల్లో దర్జాగా ప్రయాణం చేయవచ్చు.

– భానుమతి, వైరా

ఖర్చులు మిగులుతాయి..



రామయ్య దర్శనానికి భద్రాచ లం వచ్చాను. తిరుగు ప్రయా ణంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఉచిత పథకం అమలులోకి రావడంతో ఉచితంగా మా ఊరు వెళ్లే అవకాశం వచ్చింది. వైఎస్ఆర్ హయాం తరువాత మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంద డానికి అవకాశం ఏర్పడింది. ఎదో ఒక పని మీద పట్టణానికి వెళ్లాల్సి వచ్చినప్పుడు రవాణా ఖర్చులు మిగులుతాయి.

– రేణుక, జనగామ

జనావాసాల్లో మద్యం దుకాణాలు

చర్ల: చర్ల మండలంలోని పలు గ్రామాల్లో మద్యం దుకాణాలు ఎక్కడపడితే అక్కడ వెలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రార్థనా మందిరాల సమీపాల్లోనే విచ్చల విడిగా దుకాణాలు కొనసాగుతున్నాయి. తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మం దిరాలు, చర్చీల సమీపాల్లో మద్యం బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారు. దీంతో పూజలు, ప్రార్థనలకు వచ్చి వెళ్లే భక్తులకు ముఖ్యమంగా మహిళా భక్తు లకు మందు బాబులు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తు న్నారు. కార్తీక మాసం కొనసాగుతుండగా మం దిరాల్లో తెల్లవారుజామున మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. చర్చీలలో తెల్లవారు జామున జరిగే టవర్ ప్రెయిర్‌లలో క్రైస్తవ మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో మందిరాలు, చర్చీల సమీపాల్లో విక్రయాలు చేయ వద్దని స్థానికులు నిర్వాహకులను కోరినప్పటికీ పట్టించుకోలేదు.

ఈ పరిస్థితి మండల కేంద్రంలోని పలు ప్రాం తాలతో పాటు రాళ్లగూడెం, కుదునూరు, ఆర్ కొత్త గూడెం, సత్యనారాయణ పురం, కలివేరు, తేగడ, కొత్తపల్లి, లింగాపురం, కొయ్యూరు, సీకత్తిగూడెం, పెదమిడిసిలేరు, చినమిడిసిలేరు, ఆంజనేయపురం తదితర గ్రామాల్లో అధికంగా కనిపిస్తోంది. ఈ షాపుల నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్ శాఖల అదికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రమాదకరంగా మూలమలుపు



ఎలాంటి హెచ్చరిక బోర్డులూ లేని మూలమలుపు..

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక గ్రామం లో జిన్నింగు మిల్లు వద్ద మొండికుంట-సారపాక రహదారిపై మూలమలుపు ప్రమాదకరంగా ఉంది. మూలమలుపు వద్ద ఇరువైపులా ఎలాంటి హెచ్చ రిక బోర్డులూ లేకపోవడంతో తరచూ ఎదురెదు రుగా వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నాయి.

ఈ ఘటనల్లో ఎందరో గాయాలపాలవుతు న్నారు. రాత్రి సమయాల్లో ఈ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. అటు వెలుతూరుగాని, ఇటు హెచ్చరికబోర్డులుగాని లేకపోవడంతో వాహన దారులు ఇబ్బందులు మరింత స్థాయిలో ఉంటు న్నాయి. మూలమలుపు సమీపంలోనే జిన్నింగు మిల్లు ఉండటంతో ప్రతి రోజు పదుల సంఖ్యలో పత్తి వాహనాలు ఇటు వైపుగా వస్తున్నాయి. జిన్నిం గు మిల్లు ఎదుట వాహనాలు నిలుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు ఎంతో కాలంగా కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ, పోలీస్ అధికారులు స్పందించి ఇప్పటికైనా స్పందించి సమ స్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

పొంగులేటిని కలిసిన నాయకులు

అశ్వారావుపేటరూరల్: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణలను వేర్వేరుగా శనివారం అశ్వారావుపేట నియోజకవర్గానికి చెం దిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధు లు కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో వారిని కలిసి పుష్పగుచ్ఛాలను అందించి, శాలువాతో సత్క రించారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు జూపల్లి రమేష్, సర్పంచ్ కంగాల పరమేష్, నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు, ఆకుల శ్రీను, చందు వేణుగోపాల్, చిన్నంశెట్టి నాగేంద్ర, దేవరశెట్టి బాలకృష్ణ, చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పొంగులేటి మంత్రి పదవిని చేపట్టిన సం దర్భంగా శనివారం హైదారాబాద్‌లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలను అందజేశారు. పొంగులేటిని కలసిన వారిలో చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, యర్రగొర్ల రాధ కృష్ణ, రావు రవిశంకర్, చామర్తి గోపిశాస్త్రి, సాయిల నర్సీ, భూషణ్, రొయ్యల కుమార్, వెంకటరమణ, జెట్టి వెంకట్ తదితరులు ఉన్నారు.



అశ్వారావుపేటరూరల్: మంత్రి శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు

చర్ల: మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ, సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి శాలువా కప్పి సత్కరించిన కాంగ్రెస్ నాయకులు స్థానిక సమ స్యలను ఆయనకు వివరించారు. ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన మేర కృషి చేస్తానని పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. శ్రీనివాసరెడ్డిని కలిసిన వారిలో చీమలమర్రి ముర ళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ, కేశపాక సందీప్ తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి సంస్థల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇఫ్టూ ఏరియా అధ్యక్షుడు ఏ.మంగీలాల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను కానీ, వారి సమస్యలను కానీ పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. ఎన్నికల సమయంలో అభయహస్తంలో ప్రకటించిన విధంగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల న్నింటినీ పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. తొలుత ప్రమాణ స్వీకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వ ర్లుకు ఆయన యూనియన్ తరఫున ప్రత్యేక అభి నందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు రవికుమార్, గురుమూర్తి, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రామకృష్ణ, టైసన్ తదితరు లు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని పార్టీ కార్యాలయాల్లో సీనియర్ నాయకుల నేతృ త్వంలో కేక్ కత్తిరించి, స్వీట్లు పంపిణీ చేశారు. కొన్నిచోట్ల బాణసంచా కాల్చి సందడి చేయగా.. మరికొన్ని చోట్ల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ.. సోనియా గాంధీ సూచన లతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అన్నపురెడ్డిపల్లి: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



అశ్వాపురం: ఎంపీపీ సుజాత, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో..



భద్రాచలంటౌన్: ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చంద్రుగొండ: ప్రధాన సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

గణనీయంగా మాలధారణలు

- ఏడాదికేడాది పెరుగుతున్న స్వాములు
- మండలంలో 150 మందికి పైగానే అయ్యప్ప మాలధారులు




నగర సంకీర్తన చేస్తున్న స్వాములు (ఫైల్)

దుమ్ముగూడెం: ఏజెన్సీ ప్రాంతంలో అయ్యప్పమా లధారణల సంఖ్య ప్రతీ ఏడాది గణనీయంగా పెరు గుతూ ఆధ్యాత్మికతవైపునకు పయనిస్తోంది. ప్రతీ ఏడాది కార్తీకమాసం వచ్చిదంటే అయ్యప్ప మాల ధారులు మాలలు ధరిస్తుంటారు. మండల వ్యాప్తం గా అయ్యప్పమాలధారులు సుమారు 150 మంది వరకు ఉన్నారు. 41 రోజులు కఠిన నియమాలతో దీక్షలు పూర్తి చేసుకుని తమ స్తోమతను బట్టి కేరళ రాష్ట్రంలోని శబరిమలై, ఆంధ్రాలోని ద్వారపూడి, రాజమండ్రి, భద్రాచలంలోని అయ్యప్ప సన్నిధా నంలో ఇరుముడులను అందజేస్తుంటారు. కార్తీక మాసం మొదలైనప్పటి నుంచి సాధారణ భక్తులతో శివాలయాలకు రద్దీ పెరుగుతుండగా మాల ధారు లు సైతం పెరగడంతో మాలలు వేసుకున్న గ్రామా ల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంటోంది.

నియమాల దీక్షతో ఆరోగ్యం..

అయ్యప్ప మండల దీక్షతో ఆధ్యాత్మిక చింతనతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పడితులు చెబుతున్నారు. శాస్త్రీయ పద్ధతుల ప్రకారం పురాతన కాలం నుంచి కొన్ని రకాలైన వ్యాధులకు ఆయుర్వేద చికిత్స చేయడానికి, యోగ సాధనకు మండల కాలం (41 రోజులు) ప్రామాణికంగా వాడుతున్నారు. తెల్లవారుజామునే చన్నీటి స్నానం, ఒక్క పూట భోజనం, దేవతారాధన వంటి అలవాట్లు మనిషి జీవితంపై చక్కటి ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రాల్లో చన్నీటి శిర స్నానాలు చేయడం వల్ల మెదడులోని సున్నిత నరాలు స్పందించి సుశిత శక్తి, ఏకాగ్రత, ఉత్తేజం కలగడమే కాకుండా శరీరంలోని వేడి కూడా సమతుల్యమవుతుందని చెబుతున్నారు. నుదుటిపై చందనం, కుంకుమ, విభూతి ధరిం చడం వల్ల భృగు మధ్య భాగంలోని అతి సున్నిత నరాలకు చల్లదనాన్ని ఇచ్చి గంధం సువాసన మానసిక ప్రశాంతతను ఇస్తుందని తెలుస్తోంది. వనమూలికలతో తయారయ్యే విభూతి యాంటీ బాక్టీరియల్ గా పనిచేసి వ్యాధి నిరోధక శక్తిని పెం చుతుంది. దీక్షా కాలంలో ధరించే నలుపు రంగు బట్టలు వేడిని గ్రహించి దేహానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కాళ్లకు చెప్పులు ధరించకుండా నవడ వడం వల్ల భూమిపై ఉండే చిన్న చిన్న రాళ్లు, మట్టి గడ్డలు పాదాలకు సున్నితంగా గుచ్చుకుని ఓ రకంగా ఆక్యూపంక్చర్ చర్య జరిగి నరాలకు స్పం దన కలుగుతుందని, దాంతో శరీరంలో రక్త ప్రసర ణ వ్యవస్థ మెరుగుపడుతుందని వైద్యులు తెలుపు తున్నారు. ఒంటి పూట భోజనం చేయడం వల్ల జీర్ణవ్యవస్థ క్రమబద్ధీకరించబడుతుంది. అయ్యప్ప దీక్షతో మానసిక, శారీరక ఉత్తేజం కలిగి ఆత్మస్థై ర్యం, ఏకాగ్రత పెంపొందుతాయని శాస్త్రాలు తెలుపుతున్నాయి.


సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది..



అయ్యప్ప మాల ధరించి 41 రోజులు కఠిన నియమాలతో దీక్ష చేయడం, సమయంలోపే ఆహారాన్ని స్వీకరించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. దీక్ష సమయంలో ఉదయం అల్పాహారం, మధ్యా హ్నం మితమైన ఆహారం, రాత్రి చద్ది స్వీకరించడం వలన శరీరంలో ఒక రకమైన మార్పులు సంభవిం చి ఆరోగ్యంగా ఉంటారు. అలానే భక్తి భావం పెరిగి నిత్య పూజల వైపు చూస్తుంటారు.

– వేముల శ్రీనివాసరావు, గురుస్వామి

ఏడాదంతా మంచి..



మాల ధరించిన సమయంలో నిత్యం బ్రహ్మముహూర్తంలో చల్లటి నీళ్లతో స్నానం చేయడం వల్ల సూర్యకిరణాలు ప్రసరించి ఉష్ణశక్తి వస్తుంది. దాంతో పాటు ఒక్కపూట శాఖహార ఆహార భోజనం స్వీక రించడం, సమతూల్యత పాటించడం వల్ల జీర్ణ క్రియ చక్కబడుతుంది. ఈ 41 రోజులు కఠిన నియ మాలతో చేసిన దీక్షల వల్ల సంవత్సరాంతం ఇదే ఒరవడి కలిగి ఉండటానికి ఉపయోగపడుతుంది.

– గోసుల వెంకటేశ్వరరావు, గురుస్వామి